విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,


# అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 01 - 12 - 2024





# ప్రైవేట్ వాహనాలతో ఆర్టీసీకి గండి

- చోద్యం చూస్తున్న ఆర్టీసీ డిపో మేనేజర్.
- ప్రయాణికులను చేరవేయటంలో ప్రైవేట్ వాహనాల ఆధిపత్య పోరు
- ప్రైవేట్ వాహనదారులు బాహా బాహీ
- ఒకే ప్రాంతానికి చెందిన 9ప్రైవేట్ వాహనాలు.



ఉరవకొండ, నవంబర్ 30 (అనంత ప్రభ)

స్థానిక ఆర్టీసీ డిపో పరిధిలో ప్రైవేట్ వాహనాలతోఆర్టీసీ డిపో ఆదాయానికి గండిపడుతోంది.డిపో మేనేజర్ సిబ్బంది ఆదాయం పెంచుకోవడంలో, ప్రైవేటు వాహనాలు నిరోధించడంలో చోద్యం చూస్తున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

తాజాగా శనివారం ప్రయాణికులను తరలించడంలో ఓ కారు యజమాని ట్రాక్స్ యాజమాని మధ్య ఆధిపత్య పోరుతో ఒకరికొకరు బాహాబాహీకి దిగారు. ఒకరి మీద మరొకరు విరుచుకుపడి గట్టి హెచ్చరికలు జారీ చేసుకున్నారు. వైట్ బోర్డు కలిగిన కార్లు స్టేజ్ పికప్ కూడదు. అయితే చట్ట వ్యతిరేకంగా వారు ప్రయాణికులను చేరవేస్తూ ఆర్టీసీ ఆదాయానికి అడుగునా గండి కొడుతున్నారు. ఆర్టీసీ మేనేజర్ సిబ్బంది చూసీ చూడనట్టు వ్యవహరించటంతో విమర్శలు మూట కట్టుకుంటున్నారు.– ఒకే ప్రాంతానికి చెందిన ప్రైవేటు వాహనాలు ఐదు కార్లు, నాలుగు మ్యాక్సీలు ప్రయాణికులను తరలించటం లోపోటీ నెలకొంది.ఈ వాహనాలు మొత్తం ప్రయాణికులను ఊడ్చేస్తూ ఆర్టీసీ ఆదాయానికి గండి కొడుతున్నారు.

– ఆర్టీసీకి దీటుగా పోటాపోటీగా వాహనాలను నడుపుతూ ప్రయాణికులను చేరవేస్తూ ప్రైవేట్ వాహనదారుల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతోంది. గత కొంతకాలంగా పరస్పర దాడులు సైతం కొనసాగుతున్నాయి. ఎవరైనా ప్రయాణికులు మ్యాక్స్ లో ఎక్కి దిగిపోయి కారులో వెళితే అంతే సంగతులు గొడవలకు దిగుతున్నారు. మ్యాక్సో ఎక్కి దిగి కారులో వెళ్లే ప్రయాణికులను వాహనదారులు నిలదీస్తున్నారు. కారులో ఎక్కి దిగిపోయి ముందుగా వెళుతున్న మ్యాక్సీ లో ఎక్కితే ఇక రచ్చ రచ్చే. మ్యాక్స్ లో ఎక్కి దిగి, కారులో ఎక్కి ప్రయాణించే ఓ విలేఖరికి సైత%శీ%చుక్క దొరయ్యింది. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో

కిలోమీటర్ దూరం వరకు వాహనాలను నిలుపరాదు అనే బోర్డ్ పెట్టారు. అయితే అమలు మాత్రం చేయడంలో ఆర్టీసీ వారు చేష్టలుడిగారు.

– మోటారు వాహన చట్టానికి వ్యతిరేకంగా కారు యజమానుల వివరాలను, చట్ట వ్యతిరేకంగా ప్రయా-ణికులను చేరవేస్తున్న వాహన వివరాలను ఉరవకొండ పోలీసులకు అలాగే రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారులకు ఆర్టీసీ వారు ఫిర్యాదు చేశారు. అయితే చర్యలు నామమాత్రం.

– ప్రైవేటు వాహనాల ఆధిపత్య పోరులో ఆర్టీసీ ఆదాయానికి అడుగడుగునా గండిపడుతోంది. ఆర్టీసీ ఆదాయాన్ని పెంచుకునే దిశగా ప్రైవేట్ వాహనాలను కట్టడి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు

# ఎస్టి కులధృవీకరణ పత్రాలతో ఫార్మసిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న మౌనిక



అనంతపురం, నవంబర్ 30 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి నందు పట్నం మౌనికపాల్ భర్త కొమ్మగిరి డేవిడ్ బ్రౌన్ ఈమె 1996లో ఉరవకొండ జనరల్ ఆస్పత్రి నందు బోగస్ ఎస్. టి. కులాధ్రువీకరణ పత్రం తో ఫార్మసిస్ట్ గా విధులు నిర్వహిస్తున్నారు. అనంతరం ఈమె అనంతపురం సర్వోజన ఆసుపత్రికి బదిలీ అయ్యారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈమె బి.సి.బి కి చెందినటువంటి మహిళగా నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ దృష్టికి రావడంతో ఈవిషయమై అనంతపురం జిల్లా ప్రభుత్వ సర్వజన వైద్యశాల డి. యమ్. ఇ సూపరిండెంట్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు ని కలిసి పట్నం మౌనిక ఫాల్ (ఫార్మసిస్ట్ )పై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాయలసీమ ఇంచార్జ్ మోపిరి సూర్య, కర్నూలు జిల్లా అధ్యక్షులు కుశలన్న, నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగసారి సుంకన్న, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గాలేటి శ్రీనివాసులు, రాష్ట్ర సెక్రెటరీ గుజ్జన లక్ష్మన్న లు సర్వేజనా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావును కుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవి ఈసారి మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వాలని కోరిన మీనుగ గోపాల్

ఊరవకొండ., నవంబర్ 30 (అనంత ప్రభ)

మంత్రి స్వగృహమునందు కేశవ్ సార్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇవ్వడం అయినది ఇందులో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవి ఈసారి మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వాలని ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ డా.మామిడి సుదర్శన్ గారి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడమైనది. రాయలసీమ జిల్లాల ఇంచార్జ్ మీనుగ గోపాల్ మాట్లాడుతూ ఇప్పటివరకు అన్ని ప్రభుత్వాలు కేవలం మాల సామాజిక వర్గానికి మాత్రమే చైర్మన్ పదవి ఇవ్వడమైనది ప్రస్తుతం 50 లక్షల మంది ఉన్న మాదిగ సామాజిక వర్గం వారు కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేసి మద్దతు తెలియజేసినారు దీనికి కృతజ్ఞతగ కూటమి ప్రభుత్వంవారు మాదిగ సామాజిక వర్గంలో న్యాయ కోవిదులు మేధావులు అనేకమంది ఉన్నారు వారిలో ఎవరికి చైర్మన్ పదవి ఇచ్చినా మాకు అభ్యంతరం లేదు. కావున గౌరవ రాష్ట్రముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారు, మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు, బిజెపి రాష్ట్ర నాయకురాలు పురందరేశ్వరి గారు ఈ దిశగా చర్యలు తీసుకొని మాదిగల ఆత్మగౌరవాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది కావున మాదిగ సామాజిక వర్గానికి ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవిని మా మాదిగలకే ఇవ్వాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో లత్తవరం చంద్రశేఖర్, రేణుమాకులపల్లి బి. సాకే రమేష్ ఓంకార్, తదితరులు పాల్గొన్నారు




# ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు, ఒకే చోట పెన్షన్ ను పంపిణీ చేస్తున్న సచివాలయ అధికారులు

కూడేరు, నవంబర్ 30 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే శనివారం రోజున మండల వ్యాప్తంగా పెన్షన్ ను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులు ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం, కానీ విచిత్రం ఏమిటంటే మండల పరిధిలో కడదరగుంట గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల బేకాతర చేస్తూ గ్రామ సచివాలయ పెన్షన్ పంపిణీ అధికారులు ఒక రాజకీయ నాయకుడు పేరు చెప్పుకుంటూ పెన్షన్ లబ్ధిదారులను ఏకంగా ఒక దేవాలయం దగ్గర కి పిలిపించుకుని పెన్షన్ పంపిణీ చేశారు. గతంలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేసే వారిని కానీ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేయకుండా గ్రామ సచివాలయ పెన్షన్ అధికారులు ఒక గుడి దగ్గరికి లబ్ధిదారుల ను పిలిపించుకొని పెన్షన్ పంపించడం చాలా దారుణమని లబ్ధిదారుల వాపోయారు. ఇలా ప్రభుత్వ ఆదేశాలను బేకాత చేస్తున్న గ్రామ సచివాలయం పెన్షన్ పంపిణీ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పెన్షన్ లబ్ధిదారులు వాపోయారు.



## పిన్నేపల్లి, జగనన్న లేఔట్ లలో పర్యటించిన బొంబాయి రమేష్ నాయుడు



యాడికి, నవంబర్ 30 అనంత ప్రభ)

యాడికి మండలం పిన్నేపల్లి గ్రామంలో మరియు మండల కేంద్రంలోని పిన్నేపల్లి రోడ్డు జగనన్న లేఔట్ లలో వైసిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు పర్యటించారు, ఈ సందర్భంగా రమేష్ నాయుడుతో ప్రజలు పలు సమస్యలను తెలిపారు, ముఖ్యంగా జగనన్న లేఔట్ లో వీధి లైట్స్, నీటి సమస్యలను వివరించారు మరియు పిన్నేపల్లి గ్రామంలోని ప్రజలు గ్రామంలో పార్క్ వద్ద ముళ్ళ పొదలను తొలగించి వ్యర్థాలను అక్కడ వే-యకుండా చూడమని మరియు ఆర్ డి టి కాలనీలో నీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలను వివరించగ పంచాయితీ అదికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు అవుకు నాగరాజు, వార్డ్ సభ్యులు మేకల శ్రీరాములు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన కోన ఉప్పలపాడు విద్యార్థి



యాడికి, నవంబర్ 30(అనంత ప్రభ)

ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా పూతలపట్టు లో నిర్వహించిన అండర్ 14 రాష్ట్రస్థాయి త్రోబాల్ విభాగంలో యాడికి మండలం కోన ఉప్పలపాడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం లోకనాథ్ మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. రాష్ట్రస్థాయి పోటీలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన లోకనాథ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే చిన్న పెద్దన్న, పాఠశాల సిబ్బంది మరియు గ్రామ ప్రజలు అభినందించారు

## శ్రీ సీతారామ ఆలయంలో ప్రత్యేక పూజలు



యాడికి, నవంబర్ 30 (అనంత ప్రభ)

హిందువులు ఎంతో పవిత్రంగా భావించే కార్తీక మాసం అన్ని మాసాలతో పోలిస్తే చాలా పవిత్రమైనది, ప్రత్యేక పూజలు, వ్రతాలు, ఉపవాసాలు, వనభోజనాలతో కార్తీకమాసం నెల అంతా భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోతారు. యాడికి మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న శ్రీ సీతారామ ఆలయంలో కార్తీకమాసం చివరి శనివారం సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పూజాది కార్యక్రమాలు అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుండా దేవమ్మ, నాగరాజు, చందా వెంకట లక్ష్మమ్మ, రామాంజనేయులు మరియు ఆలయ కమిటీ వారు, భక్తులు పాల్గొన్నారు

## మట్టి అక్రమ తరలింపు పై కొనసాగుతున్న విచారణ



యాడికి, నవంబర్ 30(అనంత ప్రభ)

ప్రభుత్వ భూములలో అక్రమంగా మట్టి త్రవ్వకాలు, తరలింపుపై యాడికి మండల కేంద్రంలో గత రెండు రోజుల నుంచి సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు, ఈ సందర్భంగా మూడవరోజు శనివారం గుత్తి రోడ్డు సమీపంలోని లేఔట్లలో రస్తాలకు వేసిన మట్టి ఎంత వరకు తరలించారని యాడికి మండల తహసిల్దార్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి విచారణ చేపట్టారు

## గవి మఠంలో ఆదివారం అమావస్య కార్తీక దీపోత్సవ పూజలు.

యాడికి, నవంబర్ 30 (అనంత ప్రభ)

ప్రభుత్వ భూములలో అక్రమంగా మట్టి త్రవ్వకాలు, తరలింపుపై యాడికి మండల కేంద్రంలో గత రెండు రోజుల నుంచి సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు, ఈ సందర్భంగా మూడవరోజు శనివారం గుత్తి రోడ్డు సమీపంలోని లేఔట్లలో రస్తాలకు వేసిన మట్టి ఎంత వరకు తరలించారని యాడికి మండల తహసిల్దార్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి విచారణ చేపట్టారు

## కడదరగుంటలో సివిల్ రైట్స్ డే ను నిర్వహించిన డిటి సూర్య ప్రతాప్ యాదవ్



కూడేరు, నవంబర్ 30(అనంత ప్రభ)

కూడేరు మండల స్థానక మండల పరిధిలోని కడదరగుంట గ్రామం ఎస్సీ కాలనీ యందు శనివారం రోజున డిప్యూటీ తహశీల్దారు సూరి ప్రతాప్ యాదవ్ సివిల్స్ రైట్స్ డేను నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌర హక్కుల ద్వారా సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన సామాజిక అవకాశాలు ఉన్నాయని తెలిపారు, ప్రతి ఒక్క పౌరుడు తమ హక్కులను పొందాలి అని తెలిపారు, ప్రతి నెల చివరి దినమున పౌర హక్కుల దినోత్సవం ద్వారా ప్రజలకు హక్కుల గురించి అవగాహన కల్పిస్తాము అని తెలియజేశారు, ఓటు వేయడం న్యాయపరంగా సరైన విచారణ పొందడం ప్రభుత్వ సేవలు పొందడం ప్రభుత్వ విద్యాసంస్థల్లో పిల్లలను చదివించుకోవడం తదితర విషయాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మీనుగు లలితమ్మ,డిప్యూటీ తాసిల్దారు సూర్య ప్రతాప్ యాదవ్, విఆర్వోలు రమేష్, ఎర్రమ్మ, ,పోలీస్ సిబ్బంది, వార్డ్ మెంబర్ రామాంజనేయులు, ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ అసోసియేషన్ వ్యవస్థ ని ప్రక్షాళన చేయాలి హెూం మినిస్టర్ కి రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్



అనంతపురం, నవంబర్ 30 (అనంత ప్రభ)

అనంతపురం రాష్టం లో నీతి నిజాయితీ తో పని చేసే ఎందరో పోలీసు లు ఉన్నప్పటికీ అలాంటి వారికి అవకాశం ఇవ్వకుండా కొందరు పోలీస్ ఆడహక్ వ్యవస్థ ని ఏర్పాటు చేసుకొని కొన్ని సంవత్సరాలనుండి పదవి లో కొనసాగుతూ వారు చెప్పింది అట పాడిందే పాట వేదం శాసనం అన్నట్లుగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖ ని నిర్వీర్యం చేస్తున్న వారిని పక్కన పెట్టకపోతే పోలీస్ వ్యవస్థ కె మాయని మచ్చ లాగా చరిత్ర లో మిగిలి పోతారు కనుక పోలీస్ అసోసియేషన్ ఎన్నికలు నోటిఫికేషన్ జారీ చేసి ఎందరో చదుకొన్న పోలీస్ మేధావులైన కొత్త వారికి అసోసియేషన్ ద్వారా ఎన్నికలు జరిపిన పోలీస్ లలో కొందరు జరుపు తున్న పెత్తం దారి వ్యవస్థ ను అడ్డు కట్ట వేయాలని అలాగే రాష్టంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసినప్పటికి అక్కడ పోలీస్ అసోసియేషన్ లేఖ చాలా మంది ఇబ్బందులకి గురి అవుతున్నారు ఇక చెప్పాలి అంటే ప్రభుత్వం మారిన జిల్లా పోలీస్ లీగల్ సెల్ అడ్వజర్ మరియుపి.ఆర్. ఓ లకి రెండు సంవత్సరాల కాలపరిమితి ఐయినప్పటికి కాంట్రాక్టు మెస్సేజ్ తో వారు కొనసాగిస్తూ ఎన్నో అవినీతి ఆరోపణలు ఎదురుకొంటున్న వారిని ఏమి చేయలేక పోతే ఇతర ఉద్యగులకి ఏమి న్యాయం చేస్తారు అని ఒక ఉమ్మడి అనంతపురం జిల్లా లోనే ఈ విధంగా ఉంటే రాష్టములో పోలీస్ వ్యవస్థ ఏవిధంగా ఉందొ సాక్షాత్తు డిజిపి గారికే రాజకీయ నాయకులు వార్నింగ్ ఇస్తే అసలు పోలీస్ వ్యవస్థ ఏమి చేస్తావుంది పోలీస్ అసోసియేషన్ ఎక్కడ పోయింది పోలీస్ లకి ఆత్మ గౌరవం ఉండదా అని ఇప్పిటికయినా ప్రభుత్వం మేలుకొని పోలీస్ వ్యవస్థ లో మార్పులు జరగాలి అని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆర్ఈఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగభూషణం ప్రభుత్వం దృష్టికి తెలిపారు

## మానవతను చాటుకున్న ఆర్యవైశ్యులు, ఫౌండేషన్ సభ్యులు



యాడికి, నవంబర్ 30 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని కోటవీధిలో నివాసం ఉంటున్న కంబాలూరు రామేశ్వరయ్య అనే పురోహిత్యం చేసుకొనే బ్రాహ్మణుడు శుక్రవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉండడం, బంధువులు అంత్యక్రియలకు రాకపోవడం వల్ల యాడికి మే ఐ హెల్ప్ యు మరియు వేడుకాపుర ఫౌండేషన్ సభ్యుల సహకారంతో మండల కేంద్రానికి చెందిన ఆర్య వైశ్యులు కలసి 12 వేల రూ-పాయలను చందాగా వేసుకొని వారి సాంప్రదాయ పద్ధతిలోనే అంత్యక్రియల కార్యక్రమాన్ని నిర్వహించారు. బంధువులు లేని వారికి దేవుడే దిక్కు అంటారు అలాంటి దేవుళ్ళై మీరు మా తండ్రి అంతక్రియలను పూర్తి చేసినందుకు మృతుని కుమారుడు విష్ణు ఆర్యవైశ్య సభ్యులు మరియు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ, సెక్రటరీ ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, గౌరవాధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ, చింతా నరసింహ, నాగరాజు, నిచ్చెన మెట్ల చంద్రశేఖర్, లక్ష్మీకాంతమ్మ, సుధాకర్, పుల్లయ్య, తదితర ఫౌండేషన్ సభ్యులు మరియు బంగారు బాల, గంగవరం శ్రీధర్, శేఖర్, తదితర ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు

## 64 లక్షల మందికి 18 వేల కోట్ల రూపాయల పింఛన్లు పంపిణీ

- బొమ్మనహాలు- డి హీరే హాలు మధ్యపారిశ్రామిక క్లస్టర్ ఏర్పాటు.
- బీటీ ప్రాజెక్టు గుంతకల్లు ప్రాజెక్టుల పూర్తి హామీ
- రూ 3 కోట్లు నేమకల్లు ఆంజనేయుని గుడి గోపురానికి మంజూరు హామీ.
- బిసి రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు కృషి.
- హంద్రీనీవా కాలువల సత్వర పూర్తి ఆదేశాల




ఉరవకొండ , నవంబర్ 30 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలోని నేమకల్లు గ్రామంలో సీఎం చంద్రబాబు నాయుడు శనివారం అర్ధహాసంగా పెన్షన్లు పంపిణీ చేశారు. వితంతు రుద్రమ్మ, భాగ్యమ్మ ఇంటికి స్వయంగా వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు..

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఐదు నెలల్లో 64 లక్షల మందికి 18 వేల కోట్ల రూపాయల పింఛన్లు పంపిణీ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందన్నారు. నియోజకవర్గానికిఆయన వరాల జల్లు కురిపించారు. నేమకల్లు ఆంజనేయ స్వామి గుడిలో పూజలు చేసుకుని గోపుర పునర్నిర్మాణానికి మూడు కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. భైరవాణి తిప్ప ప్రాజెక్టు, గుంతకల్లు ప్రాజెక్టు పూర్తి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. అలాగే బొమ్మన హాలు, డిహీరాహాలు మధ్య పారిశ్రామిక క్లస్టర్ ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించారు. హంద్రీనీవా కాలువల సత్వర ఆధునీకరణ చర్యలకు ఆదేశాలు ఇచ్చారు. నూతన బీసీ రెసిడెన్షియల్ పా-ఠశాలఏర్పాటు చర్యలు చేపట్టామన్నారు.

ఈ కార్యక్రమంలోఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్,జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## గుమ్మేపల్లి లో ఒక్క రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ కార్యక్రమం



శింగనమల, నవంబర్ 30 (అనంత ప్రభ)

సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో సర్పంచ్ దేగల లలితమ్మ అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం సింగనమల నియోజకవర్గం శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సూచన మేరకు ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పై ఆధారపడి జీవనం సాగిస్తున్నటువంటి వృద్ధులు వికలాంగులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు వారికి పెన్షన్లను ఒకరోజు ముందుగా లబ్ధిదారుల ఇంటివద్ద పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు చెప్పినటువంటి వాగ్దానాలు గత ప్రభుత్వంలో జరిగినటువంటి విధ్వంశాన్ని సరిదిద్దుతూ రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకుంటూ ఇచ్చిన హామీలు అమలు చేస్తూ అన్ని వర్గాల వారికి సుభిక్షమైన పాలనను నారా చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజలకు అందిస్తాన్నరంటూవారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి నాగరాజు నవీన్ నవీన్ కుమార్ దేగల శ్రీనివాసులు మాజీ సర్పంచ్ నారాయణ స్వామి వడ్డే రామాంజనేయులు దేగల లక్షమయ్య బండి ఎర్రిస్వామి దేగల ఓబిలేసు కమ్మర నారాయణస్వామి కమ్మర శ్రీనివాసులు రంగయ్య మల్లికార్జున ఓబుళపతి దేగల కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబుకు మెమెంటోను అందజేసిన జెసి అష్మిత్ రెడ్డి



అనంతపురం, నవంబర్ 30 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లాలో పర్యటించిన సీఎం చంద్రబాబును తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి శనివారం కలిశారు. రాయదుర్గం నియోజకవర్గంలోని నేమకల్లులో ఎన్టీఆర్ భరోసా ఫించన్ కానుక పంపిణీలో కలిసి మెమెంటోను అందజేశారు. అనంతరం నియోజకవర్గంలోని పలు సమస్యలు, అభివృద్ధి పనుల గూర్చి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు.

## గ్రామ సచివాలయ అధికారులతో కలిసి పెన్షన్ పంపిణీ చేసిన తెదేపా మండలం కన్వీనర్



ఆత్మకూరు, నవంబర్ 30( అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రం నందు శనివారం రోజున ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలు మేరకు సచివాలయ అధికారులు మరియు తెదేపా మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు చేతుల మీదుగా లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను ఉదయం 5 గంటలకు ఇంటి వద్దకే వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ ను పంపిణీ చేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అభిమాని పెరాలసిస్ తో బాధపడుచుండగా మండల కన్వీనర్ మరియు తెదేపా నాయకులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి పింఛన్ పంపిణీ చేశారు.

## తహశీల్దారు భరత్ కుమార్ కు ప్రగాఢ సానుభూతులు తెలియజేసిన డిటి సూరి ప్రతాప్ యాదవ్



కూడేరు, నవంబర్ 30 (అనంత ప్రభ)

కూడేరు మండలం తహశీల్దారు కార్యాలయం నందు డిప్యూటీ తహశీల్దారు సూరి ప్రతాప్ యాదవ్ రెవెన్యూ సిబ్బందితో కలిసి శనివారం రోజు న తహశీల్దారు భరత్ కుమార్ కు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తహశీల్దారు భరత్ కుమార్ అనంతపురం జిల్లాలోని పలు మండలాలలో తహశీల్దారు గా విధులు నిర్వహించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్య పరిస్థితుల వల్ల శుక్రవారం రోజున మృతి చెందడంతో కూడేరు డిప్యూటీ తహశీల్దారు సూరి ప్రతాప్ యాదవ్ రెవెన్యూ సిబ్బందితో కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బాల స్వస్త్య కార్యక్రమం



ఆత్మకూరు, నవంబర్ 30 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు ఆధ్వర్యంలో రాష్ట్ర బాల స్వస్త్య కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల నందు ప్రతి విద్యార్థి విద్యార్థినికి రక్త పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి మాట్లాడుతూ పిల్లలు పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను ప్రాధాన్యతను బాల్య వివాహాలు చేసుకోవడం ద్వారా కలిగే అనార్థాలను ఆయన పిల్లలకు క్షుణ్ణంగా వివరించారు, ఈ కార్యక్రమంలో పీహెచ్సీ డాక్టర్ భార్గవి, డిఐసి మేనేజర్ రజిత, సూపర్వైజర్ షమీమ్ తారా, మధుబాబు, తులసమ్మ, ఏఎన్ఎం పోలమ్మ, లలిత, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం ఆఖరి దినం కావడంతో రామదుర్గం ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు



కూడేరు, నవంబర్ 30 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రానికి సమీపంలోని రామదుర్గం ఆంజనేయ స్వామికి కార్తీక మాసం ఆఖరి దినం కావడంతో ఆంజనేయ స్వామి వారికి శనివారం రోజున ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతపురం నివాసులు కుమార్ దంపతులుస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, ఈవిధ రకాల పుష్పాలతో స్వామివారిని అలంకరించి ఆకు పూజ చేయించారు. స్థానిక మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదములు ఆలయ అర్చకుడు అందజేశారు. శనివారం రాత్రి భక్తులచే భజన బృందం,భజనలు నిర్వహించారు, వచ్చిన భక్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.

## ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేస్తున్న మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



మడకశిర , నవంబర్ 30 (అనంత ప్రభ)
రేపు ఒకటవ తారీఖు ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మడకశిర మండలంలో ఆర్.అనంతపురం, గ్రామంలో మరియు మడకశిర పట్టణం వాల్మీకి సర్కిల్ లో మరియు ఆమిదలగొంది, గౌరిపురం,గ్రామాలలో ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి స్థానిక నాయకుతో, అధికారులతో కలిసి పింఛన్ పంపిణీ చేసిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మరియు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ గుండుమల తిప్పేస్వామి
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి గారు, మండలం కన్వీనర్, క్లస్టర్ ఇంచార్జ్, ప్రధాన కార్యదర్శులు,బూత్ ఇంచార్జ్లు,తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తెల్లవారుజాము నుంచి పింఛన్ల పంపిణీ ఎంపీడీవో నిర్మల కుమారి



శింగనమల, నవంబర్ 30 (అనంత ప్రభ)
డిసెంబర్ 1వ తేదీ ఆదివారం అవుతున్నందున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం నేడు తెల్లవారుజామున నుంచి పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీఓ నిర్మల కుమారి తెలిపారు. శనివారం ఆమె మండల కేంద్రంలోని లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి వెంకటలక్ష్మి. పంచాయితీ కార్యదర్శి లీలారాణి. సోషల్ వెల్ఫేర్ అధికారి మధు. ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సింగనమల మండలం లో విజయవంతమైన పింఛన్ల పండుగ పంపిణి



శింగనమల, నవంబర్ 30 (అనంత ప్రభ)
సింగనమల మండలంలో వ్యాప్తంగా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో దాదాపు 98% పింఛన్ల పంపిణీ చేయడం జరిగింది సింగనమల నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీ బండారు శ్రావణి శ్రీ ఆదేశానుసారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి నిర్మల కుమారి తహసిల్దార్ శ్రీ బ్రహ్మయ్య వారి సిబ్బంది సచివాలయ ఉద్యోగులు పింఛన్ల లబ్ధిదారులు సహకారంతో ఒకరోజు ముందుగానే 98% పింఛన్లను పంపిణీ చేసినందుకు అధికారులు అందరికీ మరియు లబ్ధిదారులకు హృదయపూర్వక ధన్యవాదాలు
సింగనమలకు చెందిన కమ్మక్క బాలమ్మ అనారోగ్యంతో అనంతపురం పట్టణమునందు ఆనంద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఉన్న ఆమెకు సచివాలయం సిబ్బంది ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్ అనంతపురం హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఆమెకు వీరు వెళ్లి పింఛను మానవతా దృక్పథంతో ఇచ్చినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుకుంటున్నాను

## చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలికిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, నవంబర్ 30 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా,రాయదుర్గం నియోజకవర్గము,బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు నేమకల్లు హెలీప్యాడ్ కు చేరుకున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.






## ధర్మవరం పట్టణంలో జగ్గుల ప్రకాష్ మాదిగ ఐదవ వర్ధంతి



ధర్మవరం, నవంబర్ 30 (అనంత ప్రభ)
శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని డాక్టర్ బాబు జగజీవన్ రాయ్ విగ్రహం వద్ద జగ్గుల ప్రకాష్ మాదిగ ఐదవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్పి, వి .హెచ్. పి .ఎస్, ఎం .ఈ ఎఫ్, ఎం.ఎం.ఎస్, ఎమ్మెస్ .ఎఫ్, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జగ్గుల ప్రకాష్ మాదిగ కు ఘనంగా నివాళులర్పించారు అనంతరం ధర్మవరం ఇంచార్జ్ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ బూదెప్ప మాట్లాడుతూ మన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో అనంతపురం ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేసి తనదైన పద్ధతిలో పనిచేసే క్రమంలో అకాల మరణం పొందిన తీసే జగ్గుల ప్రకాష్ గారి 5వ వర్ధంతి సందర్భంగా ఈరోజు శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో స్థానిక జగ జీవన్ రాయ్ నగర్ నందు జగ్గుల ప్రకాష్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది అని అన్నారు అలాగే డిసెంబర్ 1వ తేదీ అనగా ఆదివారం రోజున ఉదయం 11:30 నిమిషాలకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరగబోయే ఎమ్మార్పీఎస్ సమావేశమునకు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్న జాతీయ నాయకులు మున్నంగి నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డు రామకృష్ణ మాదిగ, వీరందరూ హాజరుకానున్నారు కావున ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్ .పి నాయకులు ప్రతి ఒక్కరు హాజరై ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ధర్మవరం ఎమ్మార్పీఎస్ కమిటీ తరఫున ప్రతి ఒక్క మాదిగను హాజరుకావాలని కోరుచున్నాను అని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. బూదెప్ప మాదిగ అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ధర్మవరం మండల అధ్యక్షులు సాకే. నాగరాజు, ఎన్. నారాయణ, బి పూజారి పెద్దన్న, ఆసాది, నరసింహులు, పూజారి హరికుమార్,పూజారి ప్రభాస్ ,పూజారి రామకృష్ణ, కేతిరెడ్డి కాలనీ ఎం బావన్న, సాకే నల్లప్ప, తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

## ఇంటింటికి పింఛన్ డబ్బులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, నవంబర్ 30 (అనంత ప్రభ)
బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని గౌరయ్య కొట్టాలు కాలనీలో మరియు ఆర్.డి.టి. హై స్కూల్ లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు,దివ్యాంగులకు,ఒంటరి మహిళలకు పింఛన్ డబ్బులు పంపిణీ చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బులు పేదలకు ఇవ్వకుండా ఎగరగొట్టిందని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక నెల తీసుకోకపోతే వచ్చే నెలలో 2 నెలలు కలిపి పింఛన్ డబ్బులు ఇవ్వనున్నారు. అలాగే మూడు నెలల పింఛను కూడా ఒకే దఫా ఇవ్వనున్నారు. ఆ తర్వాత కూడా తీసుకోకపోతే లబ్ధిదారులు తిరిగి దరఖాస్తు చేస్తే, పింఛన్ ను పునరుద్ధరణ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కూటమి నేతలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## చిన్నారి బాలుడు చేతన్ హత్యకు గురై మృతిచెందడం తో కొవ్వొత్తు లతో నివాళులు



మడకశిర , నవంబర్ 30 (అనంత ప్రభ)
చిన్నారి బాలుడు చేతన్ హత్యను ఖండిస్తూ చైతన్ ఆత్మకు శాంతి చేకూరాలని సిపిఐ తాలూకా కార్యదర్శి ఆర్.జి.పవిత్ర ఆధ్వర్యంలో బాలుడు మృతికి పెద్ద ఎత్తున కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలో వైయస్సార్ సర్కిల్ వరకు కొవ్వొత్తులతో విద్యార్థులు ర్యాలీ చేపట్టి వైయస్సార్ సర్కిల్ వద్ద మానవహారంగా కొవ్వొత్తులతో నిరసన తెలిపి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. పెద్ద ఎత్తున విద్యార్థి చైతన్ ను హత్య చేసిన హంతకున్ని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. అనంతరం ఆర్ .జి.పవిత్ర మాట్లాడుతూ ఆమిదాల గొంది గ్రామంలోని హైస్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న బాలుడు చైతన్ ను పాఠశాల నుండి మేనమామ కిడ్నాప్ చేసి మడకశిర పావగడ కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో బాలుడు ని హతమార్చడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ఇలాంటివి పునరావ్రతం కాకుండా గట్టి చర్యలు ప్రభుత్వం పోలీస్ అధికార యంత్రాంగం చేపట్టాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులపై శ్రద్ధ వహించాలన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. బాలుడి హత్యా కేసును కొన్ని గంటలకే ఛేదించి నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసిన పోలీస్ ఉన్నత అధికారి ఎస్.పి. డి.ఎస్పి. సి ఐ లను మరియు పోలీస్ డిపార్ట్మెంట్ ను అభినందించారు నిందితుడు కి సహకరించిన వాళ్లు ఎంత మంది ఉన్న వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్ర్యమంలో బాలికల హాస్టల్ వార్డెన్ సునీత సిపిఐ నాయకులు కన్యాకుమారి, అంజలీదేవి,నవీన్, లావణ్య, అంజలి తదితరులు పాల్గొన్నారు


## చిన్నారి బాలుడు చేతన్ హత్యకు గురై మృతిచెందడం తో కొవ్వొత్తు లతో నివాళులు



మడకశిర , నవంబర్ 30 (అనంత ప్రభ)
చిన్నారి బాలుడు చేతన్ హత్యను ఖండిస్తూ చైతన్ ఆత్మకు శాంతి చేకూరాలని సిపిఐ తాలూకా కార్యదర్శి ఆర్.జి.పవిత్ర ఆధ్వర్యంలో బాలుడు మృతికి పెద్ద ఎత్తున కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలో వైయస్సార్ సర్కిల్ వరకు కొవ్వొత్తులతో విద్యార్థులు ర్యాలీ చేపట్టి వైయస్సార్ సర్కిల్ వద్ద మానవహారంగా కొవ్వొత్తులతో నిరసన తెలిపి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. పెద్ద ఎత్తున విద్యార్థి చైతన్ ను హత్య చేసిన హంతకున్ని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. అనంతరం ఆర్ .జి.పవిత్ర మాట్లాడుతూ ఆమిదాల గొంది గ్రామంలోని హైస్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న బాలుడు చైతన్ ను పాఠశాల నుండి మేనమామ కిడ్నాప్ చేసి మడకశిర పావగడ కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో బాలుడు ని హతమార్చడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ఇలాంటివి పునరావ్రతం కాకుండా గట్టి చర్యలు ప్రభుత్వం పోలీస్ అధికార యంత్రాంగం చేపట్టాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులపై శ్రద్ధ వహించాలన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. బాలుడి హత్యా కేసును కొన్ని గంటలకే ఛేదించి నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసిన పోలీస్ ఉన్నత అధికారి ఎస్.పి. డి.ఎస్పి. సి ఐ లను మరియు పోలీస్ డిపార్ట్మెంట్ ను అభినందించారు నిందితుడు కి సహకరించిన వాళ్లు ఎంత మంది ఉన్న వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్ర్యమంలో బాలికల హాస్టల్ వార్డెన్ సునీత సిపిఐ నాయకులు కన్యాకుమారి, అంజలీదేవి,నవీన్, లావణ్య, అంజలి తదితరులు పాల్గొన్నారు


## హిందూ ముస్లిం భాయి భాయి : కొట్టం మాలిక్..



పామిడి, నవంబర్ 30 (అనంత ప్రభ)
పామిడి పట్టణము నందు తెలుగుదేశం పార్టీ నాయకుడు అయినటువంటి కొట్టం మాలిక్ తన సొంత నిధులతో స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయము నందు మాల ధరించినటువంటి 300 మంది స్వాములు అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొట్టం మాలిక్ మాట్లాడుతూ మాల ధరించినటువంటి స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, హిందూ ముస్లిం భాయి భాయి అన్నట్టుగా, భిన్నత్వంలో ఏకత్వంల స్వతంత్ర భారతదేశంలో హిందూ ముస్లిం మనమందరం ఒక్కటేనని ఈ సందర్భంగా తెలపడం జరిగింది.

## మానవత్వం చాటుకున్న పావగడ రూరల్ సీఐ గిరీష్



మడకశిర , నవంబర్ 30 (అనంత ప్రభ)
మడకశిర పట్టణ పరిధి మధుగిరి రోడ్డు బైపాస్ లో ద్విచక్ర వాహనం ను టీచర్ వాహనం ఢీకొనింది ద్విచక్ర వాహనంలో ఉన్న వృద్ధుడు తలకు ‘ కాళ్లకు బలమైన దెబ్బలు తగలడంతో ‘ కర్ణాటక ప్రాంతం పావగడ నుండి మధుగిరి వైపు పావగడ రూరల్ సీఐ గిరీష్ తన ప్రభుత్వ వాహనంలో అటువైపు వెళుతుండగా ద్విచక్ర వాహనం దారుడు రోడ్డు ప్రమాదంలో బలమైన దెబ్బలతో గాయపడి కొట్టుమిట్టాడుతుండడం చూసి కర్ణాటక సిఐ గిరీష్ తన వాహనంలో మడకశిర ప్రభుత్వాసుపత్రికి చేర్పించారు . వైద్యులకు ఇతడికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు . పావగడ రూరల్ సీఐ గిరీష్ కు పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పండుగ..పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎంపీడీవో..



పామిడి, నవంబర్ 30 (అనంత ప్రభ)
రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అర్హులకు పామిడి ఎంపీడీవో మరియు సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ప్రతినెల ఒకటో తారీకు ఉదయం ఐదున్నర గంటలకే పంపిణీకి నిధులు సమకూర్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేకంగా కృతజ్ఞతాభివందనాలు ప్రజలు తెలియజేస్తున్నారు. గత ప్రభుత్వంలో రెండు మూడు తారీకులైన పెన్షన్లు పంపిణీ చేసేవారు కాదని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయినప్పటికీ డిసెంబర్ ఒకటవ తారీకు ఆదివారం కావడంతో వృద్ధులు ఇబ్బంది పడకూడదని ముందుగా నవంబర్ 30వ తారీఖునే పెన్షన్ పంపిణీ చేయడం సంతోషదాయకమైన విషయమని పెన్షన్ దారులు ఆనందాన్ని వ్యక్తపరచడం జరిగింది. అంతేకాకుండా నవంబర్ 30వ తారీకు పెన్షన్ తీసుకొని వారికి డిసెంబర్ 2 సోమవారం రోజున పెన్షన్ తీసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పామిడి ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది..

## అభయ ఆపద్బాంధవ సంస్థ ద్వారా రక్తదానం చేసిన యువకుడు..



పామిడి, నవంబర్ 30 (అనంత ప్రభ)
గత కొన్ని సంవత్సరాలుగా అభయ ఆపద్బాంధవ సంస్థ ద్వారా ఎంతోమంది యువకులు రక్త దానం చేయడం జరిగింది. పామిడి పట్టణానికి చెందినటువంటి కొంతమంది యువకుల ఆలోచన ద్వారా ఈ సంస్థ ఏర్పాటు చేయడం జరిగింది. ఎవరికైనా రక్తం కావాలంటే ముందుగా గుర్తొచ్చేది అభయ ఆపద్బాంధవ సంస్థ. రాయదుర్గం పట్టణానికి చెందిన రహీనా అనే నిండు గర్భిణి కి రక్తం అవసరం కావడంతో అభయ ఆపద్బాంధవ సంస్థను అనుసరించగా ఈ సంస్థ ద్వారా వెంటనే స్పందించి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు పామిడి పట్టణానికి చెందినటువంటి రవి కిరణ్ అనే యువకుడు రక్తదానం చేయడం జరిగింది. ఈ అభయ ఆపద్బాంధవ సంస్థ ద్వారా ఎంతోమందికి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గర్భిణి బంధువులు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఈ అభయ ఆపద్బాంధవ సంస్థ ద్వారా మాకు మేలు జరిగిందని, ఇలా ఎంతో మంది కుటుంబాలకు మేలు జరుగుతోందని, ఈ సందర్భంగా అభయ ఆపద్బాంధవ సంస్థ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది..

## కీర్తించడం ద్వారా భక్తిమార్గం..



పామిడి, నవంబర్ 30 (అనంత ప్రభ)
పామిడి పట్టణము నందు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైనటువంటి భోగేశ్వర స్వామి దేవాలయం నందు కళాకారులను ఆలయ అర్చకులు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ సాహిత్య సంగీత గానముల సంయుక్తమే భజనలు అంటూ పామిడి ఆలయాల సేవకుడు అన్నారు. కీర్తంచడం, భజించడం నవవిధ భక్తిమార్గాలలో ఒకటి అని అన్నారు. నెల రోజుల బాటు పామిడి పురాతన దేవాలయం భోగేశ్వర స్వామి దేవాలయం లో భజనలు చేసిన కళాకారులను సత్కరించారు. ఈఓ క్రిష్టయ్య ఆధ్వర్యంలో నారాయణ మూర్తి, వెంకటరాముడు, అర్చకులు రాము, చంద్ర, అనిల్ వారిని సత్కరించారు.హార్మోనియం కళాకారుడు రామకృష్ణ, భజన సంఘం అధ్యక్షులు పూల ఓబిలేసు ఆధ్వర్యంలో భజనలు నిర్వహించడం జరిగింది..

AP 4PG 01 11 2024 SUNDAY qxp_Layout 1 30-11-2024 10:56 PM Page 4



# బ్లాక్ అండ్ వైట్ కాంబినేషన్‌లో ఇస్మార్ట్ పోరి సెగలు.. అక్కడ ముడి విప్పిందో అంతే!



తెలుగు సినీ పరిశ్రమలో కన్నడ భామల హవా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అనుష్క శెట్టి, రష్మిక మందన్న, అషికా రంగనాథ్, శ్రీలీల, ప్రియాంక మోహన్ తదితరులు టాలీవుడ్‌ను ఏలుతున్నారు. ఈ కోవలోకే వస్తారు నభా నటేష్. చూడచక్కని అందం, మెస్మరైజింగ్ లుక్‌తో తెలుగు ప్రక్షకులకు బాగా దగ్గరయ్యారు నభా. అయితే ఏమైందో ఏమో కానీ ఈ ముద్దుగుమ్మ తెలుగు సినిమాలలో కనిపించడం లేదు

11 డిసెంబర్ 1995న కర్ణాటకలోని ప్రముఖ ఆధ్యాత్మిక పట్టణం శృంగేరీలో జన్మించారు నభా నటేష్. ఉడిపిలోని ఎన్ఎంఏఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ పూర్తి చేశారు. విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత మోడలింగ్ వైపు వచ్చిన నభా.. భరత నాట్యం, వెస్ట్రన్ డ్యాన్స్‌లలో ప్రావీణ్యం సంపాదించారు. ప్రకాష్ బెలావడి అనే జాతీయ అవార్డ్ అందుకున్న దర్శకుడు ఈమె కెరీర్‌ను మలుపు తిప్పి సినీ జీవితం వైపు బలమైన అడుగులు వేయించారు.

19 ఏళ్ల వయసులో కన్నడ అగ్ర కథానాయకుడు శివ రాజ్ కుమార్ హీరోగా వచ్చిన వజ్రకాయలో హీరోయిన్‌గా నటించే అవకాశాన్ని అందుకున్నారు నభా నటేష్. ఈ సినిమా ఏకంగా 100 రోజులు ప్రదర్శింపబడటంతో పాటు వసూళ్ల వర్షం కురవడంతో తొలి చిత్రంతోనే నభా నటేష్ లక్కీ హ్యాండ్ అనిపించుకున్నారు. తర్వాత సాహెబాలో నటించిన నభా నటేష్ .. 2018లో సుధీర్ బాబు హీరోగా వచ్చిన నన్ను దోచుకుందువటే మూవీ ద్వారా తెలుగు వారిని పలకరించారు.

తన క్యూట్ లుక్స్, నటనతో టాలీవుడ్ డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కళ్లలో పడిన నభా నటేష్ .. ఆయన దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్‌లో ఛాన్స్ అందుకున్నారు. ఇందులో నటన, డ్యాన్స్, డైలాగ్‌లలో ఇరగదీసిన నభా నటేష్ ఇస్మార్ట్ పోరి అనిపించుకున్నారు. రాబోయే రోజుల్లో ఈ ముద్దుగుమ్మ దున్నేస్తారని అంతా అనుకున్నారు. ఆ తర్వాత నభా నటేష్ చేసిన డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో, డార్లింగ్ వంటి చిత్రాలు ఫ్లాప్ అయ్యాయి.

ఫ్లాప్స్ వచ్చినా హీరోయిన్లు ఎక్కడో ఒక చోట కనిపిస్తారు. కానీ దాదాపు ఏడాది పాటు నభా నటేష్ కనిపించకపోవడంతో ఆమెకు ఏమైందా అని అభిమానులు షాక్ అయ్యారు. తనకు యాక్సిడెంట్ జరిగిందని.. ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో కొన్ని సర్జరీలు కూడా చేయాల్సి వచ్చిందని స్వయంగా నభా నటేష్ సోషల్ మీడియా ద్వారా చెప్పడంతో అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రమాదం కారణంగా శారీరకంగా, మానసికంగా ఎంతో బాధను అనుభవించానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభూలో హీరోయిన్‌గా నటిస్తున్న నభా నటేష్ ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆమె తరచుగా తన వ్యక్తిగత వివరాలు, సినిమాల డిటెయిల్స్‌ను అప్‌డేట్ చేస్తుంటారు. తాజాగా బ్లాక్ అండ్ వైట్ కాంబినేషన్ డ్రెస్‌లో డీప్ నెక్ అందాలను చూపిస్తూ ఆమె చేసిన ఫోటో షూట్ కుర్రాళ్లకు సెగలు రేపుతోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇంకేందుకు ఆలస్యం మీరూ ఓ లుక్కేయండి.




# అక్కినేని కోడలా మజాకా.. నేషనల్ లో కాదు.. ఇంటర్నేషనల్ లెవెల్ లో..!



శోభితా ధూళిపాళ్ల.. ఈ అమ్మడు పేరు తెలియని సిని ప్రియులుండరు. ఒకప్పుడు నటిగా, తెలుగు అమ్మాయిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. ఇటీవల అక్కినేని నాగ చైతన్యతో ఎంగేజ్ మెంట్ చేసుకుని అక్కినేని కోడలిగా పరిచయమయ్యింది. ఈ ఎంగేజ్ మెంట్ తరువాత శోభితా మోస్ట్ పాపులర్ సెలబ్రిటీగా గుర్తింపు తెచ్చుకుంది. దీంతో ఈ అమ్మడుపై మరింత ఫోకస్ పెరిగింది. ప్రస్తుతం ఈ బ్యూటీ ఓ ప్రతిష్టాత్మక అవార్డుకు నామినేట్ అయింది. స్టేట్ లెవల్, నేషనల్ లెవల్ ఫిల్మీ అవార్స్ కో కాదు. ఇంటర్నేషనల్ అవార్డుకు నామినేట్ అయింది. ఇంతకీ అక్కినేని కోడలు ఏ అవార్డుకు నామినేట్ అయ్యిందంటే?

బాలీవుడ్ మూవీతో ఫేమస్ అయినా శోభిత వాస్తవానికి తెలుగు అమ్మాయే. కాలేజ్ డేస్ లోనే మోడలింగ్ లోకి అడుగుపెట్టింది శోభిత. ఇండియాలో ప్రముఖ మోడల్స్ శోభిత పేరు తెచ్చుకుంది. శోభిత బ్యూటీ కంటెస్ట్ ల్లో పాల్గొని పలు టైటిట్ లను సొంతం చేసుకుంది. ఆ తరువాత నటనపై ఆసక్తితో ఇండస్ట్రీలో అడుగుపెట్టింది శోభిత. తొలిసారి విక్కీ విశాల్ హీరోగా అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో రూపొందిన 'రామన్ రాఘవ్ 2.0' మూవీలో నటించింది. ఆ తర్వాత 'చెఫ్','కళాకంది'అనే హిందీ చిత్రాల్లో తన నటనతో మెప్పించింది. తరువాత అడివి శేష్ హీరోగా నటించిన 'గూఢచారి'తో టాలీవుడ్ అడుగుపెట్టింది శోభితా. మేడ్ ఇన్ హెవెన్, ది నైట్ మేనేజర్, మేజర్ మూవీస్ తో తెగ పాపులారిటీ సంపాదించుకుంది.

ఇదెలా ఉంటే.. శోభిత దూళిపాళ్ల.. ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక ఎమ్మీ అవార్డుల నామినేషన్స్ లో నిలిచింది. ఈ ఏదాడి ఎమ్మీ అవార్డులను ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ అందజేస్తుంది. 52వ అంతర్జాతీయ ఎమ్మీ అవార్డుల ఈవెంట్ యూఎస్‌లోని న్యూయార్క్‌లో నిర్వహిస్తున్నారు. ఈ ఈవెంట్ కు ఇండియన్ కమెడియన్, నటుడు వీర్ దాస్ తొలిసారి వ్యాఖ్యతగా వ్యవహరించనున్నారు. 14 విభాగాల్లో అందజేసే ఈ అవార్డు కోసం ఈ ఏడాది 21 దేశాల నుంచి 56 మంది నామినేషన్స్‌లో ఉన్నారు.

అనిల్ కపూర్, ఆదిత్య రాయ్ కపూర్, శోభితా ధూళిపాళ్ల నటించిన వెబ్ సిరీస్ 'ది నైట్ మేనేజర్' .. ఎమ్మీ అవార్డ్స్ 2024 లో బెస్ట్ డ్రామా సిరీస్ విభాగంలోనామినేట్ అయ్యింది. ఈ సిరీస్ లెస్ గౌట్టెస్ డి డైయు (డ్రాప్స్ ఆఫ్ గాడ్) (ఫ్రాన్స్), ది న్యూస్ రీడర్ - సీజన్ 2 (ఆస్ట్రేలియా), ఐయోసి ఎల్ ఎస్పియా అర్రెపెంటిడో - సీజన్ 2 (అర్జెంటీనా)లు ఈ అవార్డు కోసం పోటీపడుతున్నాయి. మరోవైపు.. 14 కేటగిరిలలో భారత్ నుంచి ఎన్నికైన.. మొదటి సిరీస్ గా రికార్డ్ సృష్టించింది. దీంతో చిత్ర బృందం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ డ్రామా సిరీస్ కు అవార్డు దక్కుతుందో లేదో చూడాలి.

# 'కిస్సిక్' రెమ్యునరేషన్ .. అన్ని కాంట్రవర్సీలకు ఇచ్చిపడేసిన శ్రీలీల



భారతీయ చిత్ర పరిశ్రమలో స్పెషల్ సాంగ్స్ కి ఒక సెపరేట్ లీగ్ ఉంటుంది అని చెప్పాలి. పలు సినిమాలకి హైప్ ని ఇచ్చేది కూడా దాదాపు పాటలే అని చెప్పడంలో కూడా ఎలాంటి సందేహం లేదు. ఇపుడు వస్తున్న పలు భారీ చిత్రాల్లో దాదాపు ఐటెం సాంగ్ లేకుండా ఆ మూవీ పూర్తి కావడం లేదు. అలా ఇపుడు మొత్తం పాన్ ఇండియా ఆడియెన్స్ ఓ రేంజ్ లో ఎదురు చూస్తున్న సినిమా ఏదన్నా ఉంది అంటే అది ఖచ్చితంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సెన్సేషనల్ సీక్వెల్ చిత్రం పుష్ప 2 అని చెప్పొచ్చు.

దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన ఈ సినిమా కోసం టాలీవుడ్‌తో పాటు యావత్ భారతదేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. అల్లు అర్జున్, సుకుమార్, దేవిశ్రీ ప్రసాద్ కాంబినేషన్ అంటే అదిరిపోయే సాంగ్స్‌కి పెట్టింది పేరు. ఇక సుకుమార్ అంటే ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్ . ఓ రకంగా అల్లు అర్జున్ ని పాన్ ఇండియా ఆడియెన్స్ కి రీచ్ అయ్యేలా చేసింది ఈ పాటలే అని చెప్పాలి. ఇలా పుష్ప 1 లో ఊ అంటావా సాంగ్ పాన్ ఇండియా సినిమాని షేక్ చేస్తే ఇపుడు పార్ట్ 2 కి కిస్సిక్ అనే సాంగ్ భారీ హైప్ క్రియేట్ చేస్తోంది.

ఈ సాంగ్ లో టాలీవుడ్ యంగ్ బ్యూటీ శ్రీలీల మెరిసింది. కిస్సిక్ సాంగ్ కోసం శ్రీలీల కంటే ముందు చాలా మంది హిందీ హీరోయిన్స్ పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ ఫైనల్ గా మేకర్స్ మాత్రం శ్రీలీల దగ్గర ఆగారు. బాలీవుడ్ బ్యూటీలను కూడా పక్కనపెట్టి శ్రీలీలనే ఈ ఆఫర్ వరించడం వెనుక రీజన్ ఏంటని సినీ వర్గాలు చర్చించుకున్నాయి. ఇందులో తేలింది ఏంటంటే ఆమె చాలా తక్కువ రెమ్యునరేషన్ తీసుకోవడమేనట. బాలీవుడ్ స్టార్ హీరోయిన్లు జాన్వీ కపూర్, శ్రద్ధా కపూర్ లు 3 కోట్లు, 4 కోట్లు అడిగితే శ్రీలీలా మాత్రం కేవలం 1 కోటికే ఐటెం సాంగ్ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

పైగా శ్రీలీల ఇన్నేళ్ల కెరీర్ లో మొదటిసారి ఐటెం సాంగ్ ని కూడా ఒప్పుకోవడం అది కూడా అల్లు అర్జున్ వంటి స్టార్ హీరో పక్కన కావడంతో సినిమాకు బూస్ట్ వచ్చింది. ఇపుడు ఈ రెండు అంశాలపై కూడా శ్రీలీల క్లారిటీ ఇచ్చింది. శ్రీలీల ఈ సాంగ్ కోసం ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ తీసుకోలేదట. ప్రస్తుతానికి జీరో రెమ్యునరేషన్ తోనే సాంగ్ ని చేసింది అని తేలిపోయింది. ఇక దీనితో పాటుగా అసలు ఐటెం సాంగ్ ఎందుకు ఓకే చేసిందో కూడా రివీల్ చేసింది.

తనకి చాలా ఐటెం సాంగ్స్ చేయమని ఆఫర్స్ వచ్చాయని.. కానీ అవన్నీ రిజెక్ట్ చేసి పుష్పకి మాత్రమే ఓకే చేశాను అని శ్రీలీల చెప్పింది. ఇదెందుకు అంటే పుష్ప 2 సాంగ్ మాత్రం తనకి మామూలు సాంగ్ లా అనిపించలేదట. అందుకే ఈ సాంగ్‌కి వెంటనే ఓకే చేశాను అని శ్రీలీల చెప్పుకొచ్చింది. ఈ లెక్కన కిస్సిక్ సాంగ్ మాత్రం శ్రీలీలని గట్టిగానే ఎగ్జైట్ చేసింది అని చెప్పాలి. కానీ తనకి మాత్రం సమంతకి వచ్చిన రేంజ్ మార్కులు ఇంకా పడలేదు. మరి చూడాలి ఫుల్ సాంగ్ వచ్చాక ఎలా ఉంటుంది అని అనేది.

# దేవకీ నందన వాసుదేవ రివ్యూ అండ్ రేటింగ్

ఈ కథ పురాణాల నుంచి కొన్ని పాత్రలను, థీమ్ ని ఆధారంగా చేసుకొని సెటప్ చేయబడింది. కంసరాజు(దేవదత్త నాగ్) మహా క్రూరుడు తనకి ఎవరు ఎదురెళ్ళినా, వెళ్లాలనే ఆలోచన వచ్చినా కూడా వారికి చివరికి మిగిలేది మరణమే. అలాంటి వాడికి ఓ రోజు కాశీలో మరణగండం అది కూడా అతని సొంత చెల్లెలు మూడో సంతానం వల్ల కలిగే బిడ్డ మూలాన జరుగుతుంది అని చెబుతాడు. అంతే దీనితో కోపంతో ముందు తన చెల్లెలి భర్తని క్రూరంగా చంపేస్తాడు.

దీనితో తన చెల్లెలి భర్తకి తమ్ముడు.. కంసరాజుపై పెట్టిన పోలీసు కేసుతో 21 ఏళ్ళు తాను జైల్లో ఉండాల్సి వస్తుంది. ఈ 21 ఏళ్ల గ్యాప్ లో తనని చంపే మూడో సంతానం పుడుతుందా? అది ఏ రూపంలో ఉంటుంది. ఈ సమయంలో సత్య (మానస వారణాసి) ఎవరు? తనతో కృష్ణ(అశోక్ గల్లా) ప్రేమలో ఎలా పడతాడు? జైల్లో నుంచి బయటకి వచ్చిన కంసరాజుకి కృష్ణ దగ్గరవుతాడు. కంసరాజుకి కృష్ణకి ఏమన్నా సంబంధం ఉంటుందా? కంసరాజు చెల్లెలు దాచిన రహస్యం ఏంటి? చివరికి కంసరాజు మరణిస్తాడా లేదా? అనేవి సినిమాలో అసలు కథ.

ఇటీవల టాలీవుడ్ సహా సౌత్ నుంచి వస్తున్న మైథలాజి టచ్ ఉన్న చిత్రాలకి ఎలాంటి ఆదరణ దక్కుతుందో చూస్తున్నాం. ఈ దేవకీ నందన వాసుదేవ కూడా ఇదే కోణంలో అది కూడా సెన్సేషనల్ హిట్ హను మాన్ ని అందించిన దర్శకుడు ప్రశాంత్ వర్మ ఇచ్చిన కథతో వచ్చింది. అయితే ఇది మాత్రం ఆ మిగతా సినిమాల తరహాలో ఆకట్టుకోవడంలో విఫలం అయ్యిందని చెప్పడంలో సందేహం లేదు.

ట్రైలర్ లో చూపినట్టుగా ఓ ఇంట్రెస్టింగ్ స్టార్ సినిమాలో కూడా మొదలవుతుంది. దీనితో ఆడియెన్స్ లోనూ చూడాలన్న ఆసక్తి కూడా పెరుగుతుంది. కానీ మెల్లగా సినిమాలో ప్రొసీడింగ్స్ చూస్తూ ఉంటే మాత్రం నీరసం రాక మానదు. సినిమాలో నడుస్తున్న కథనం కారణంగా కొన్ని సీన్స్ ఓవర్ డ్రమాటిక్ గా చాలా అవుట్ డేటెడ్ గా కనిపిస్తాయి. వీటితో సినిమా చూస్తున్నంతసేపు పరమ బోరింగ్ ఫ్లిక్ చూస్తున్న అనుభూతి కలుగక మానదు. అయితే ఈ తరహా సినిమాలో మరీ అన్నీ బోరింగ్ ఎలిమెంట్సేనా అంటే కొన్ని ట్విస్ట్ లు మాత్రం బాగున్నాయి. ముఖ్యంగా ఇంటర్వెల్ బ్లాక్ అండ్ క్లైమాక్స్ బ్లాక్ బాగా అనిపిస్తాయి.

సినిమాలో నటీనటుల ఎంపిక, కొందరి ఓవర్ యాక్షన్ లు అయితే అసలేం సినిమా తీశారు అనిపిస్తుంది. యువ హీరోలు మాస్ ఇమేజ్ కోసం తమకి మించిన రోల్స్ చేసినట్టుగా కూడా అశోక్ గల్లా పాత్ర చూస్తే అనిపిస్తుంది. సినిమాలో ఓవర్ డైలాగులు అనవసరం అనిపిస్తాయి. లైన్ లో మాత్రమే పస ఉంది కానీ కథనం నడిపిన తీరు మాత్రం దారుణంగా అనిపిస్తుంది. దర్శకుడు ఈ విషయంలో మరిన్ని జాగ్రత్తలు వహించాల్సింది. ఇంకా సినిమాలో లవ్ ట్రాక్ అలాగే ఎమోషన్స్ కూడా అసలు వర్కౌట్ కావు. ఒక మూస ధోరణిలో పాత చింతకాయ పచ్చడి సినిమా చూస్తున్న భావన ఈ సినిమా చూస్తున్నంతసేపు ఆడియెన్స్ మైండ్ లో రన్ అవుతుంది.

నటీనటుల విషయానికి వస్తే.. 'హీరో' అనే సినిమాలో డీసెంట్ ఎంట్రీ ఇచ్చిన అశోక్ గల్లా అందులో మంచి స్క్రీన్ ప్రెజెన్స్ తో కనిపించాడు. ఈ సినిమాలో పూర్తిగా మాస్ హీరో అయ్యిపోవాలి అని చేసే ప్రయత్నం మాత్రం సరిగ్గా సాగలేదు. తన లుక్స్ వరకు బాగున్నాయి. కానీ తనపై ఫైట్ సీన్స్ లాంటివి చాలా ఓవర్ గా అనిపిస్తాయి. ఓ పెద్ద బల్క్ బాడీ ఉన్న హీరోలు చేయాల్సిన ఫైట్స్ ని తనతో చేయించినట్టు అనిపిస్తుంది.

హీరోయిన్ మానస వారణాసి తన రోల్ లో హెూమ్లీ లుక్స్ లో కనిపిస్తుంది. తన నటన పర్వాలేదు కానీ ఇంకా ఇంప్రూవ్ కావాల్సి ఉంది. ఇక వీరితో పాటుగా ఆదిపురుష్ సినిమాలో హనుమంతుని రోల్ చేసిన బాలీవుడ్ నటుడు




దేవదత్త నాగే మాత్రం విలన్ గా అదరగొడతారు. ఆదిపురుష్ లో ఎంతో సౌమ్యంగా, గంభీరంగా కనిపించిన తాను ఈ సినిమాలో విలన్ గా అత్యంత క్రూరంగా విలనిజాన్ని ఉట్టి పడేలా చూపించారు. తనకి ఈ తరహా విలన్ రోల్స్ పడితే ఇంకా బాగుంటుంది ఏమో. ఇక వీరు మినహా ఝాన్సీ, దేవయాని తమ పాత్రల్లో బాగానే చేశారు. గెటప్ శ్రీను, శత్రులు నవ్విస్తారు.

సాంకేతిక వర్గానికి వస్తే .. మైథలాజికల్ టచ్ ఉన్న సినిమాలకి ఎలానో ఖర్చు ఉంటుంది. కాగా ఈ చిత్రానికి కూడా మేకర్స్ పెట్టిన ఖర్చు విజువల్స్ లో కనిపిస్తుంది. అయితే కొన్ని సీన్స్ లో వి ఎఫ్ ఎక్స్ ఇంకా నాచురల్ గా ఉండాల్సింది. అలాగే సినిమాటోగ్రఫీలో ఒక మాస్ చిత్రానికి కావాల్సిన విజువల్స్ ని అందించారు. భీమ్స్ సంగీతం పర్వాలేదు ఇంకొంచెం బెటర్ గా ఉండాల్సింది. ఎడిటింగ్ వర్క్ లో చెప్పడానికి ఏమి లేదు. చాలా వరకు పనికిరాని బోరింగ్ సన్నివేశాలే ఉన్నాయి . సో తాను ఎన్ని కటింగులు వేసినా ఈ సినిమాని కాపాడడం కొంచెం కష్టమే. సోమినేని రామకృష్ణ నిర్మాణం వహించారు. తన ఖర్చు సినిమాలో కనిపిస్తుంది కానీ ఆ ఖర్చుకి సరైన ఫలితాన్ని అందుకోవడంలో మిస్ ఫైర్ అయ్యింది.

ఇక ఫైనల్ గా చెప్పొచ్చేది ఏంటంటే.. రెండో సినిమాకే మాస్ ఇమేజ్ తెచ్చుకోవాలని చాలా మందికి ఉండొచ్చు. కానీ ఆ మాస్ ని వెతుక్కుంటూ వెళ్లే ప్రయాణంలో అశోక్ గల్లా నటుడుగా పర్వాలేదు కానీ ఇంకా కష్టపడాల్సి ఉంది. సినిమా థీమ్ ఒకే అనిపిస్తుంది. అలాగే కొన్ని ట్విస్ట్ లు ఇంటర్వెల్ బ్లాక్, క్లైమాక్స్ మైథలాజి టచ్ కొంచెం బాగా అనిపిస్తాయి. కానీ సినిమా తెరకెక్కించే విధానంలో అస్సలు పస లేదు. చాలా బోరింగ్ ట్రీట్మెంట్ తో ఒక అవుట్ డేటెడ్ సినిమా చూస్తున్న ఫీలింగ్ ని ఈ "దేవకీ నందన వాసుదేవ" మిగులుస్తుంది. సో ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులకి అంత రుచించదు.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com